# పెనుబోతు మాధవీలత

1980 – 10th class batch

## నా బడి మధురస్మృతులు



నేను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు **"శ్రీ వేణుగోపాలస్వామి సంస్కృత ఉన్నత పాఠశాల"** లో విద్య నభ్యసించడం జరిగింది. ఎవరైనా మీ స్కూల్ పేరు ఏమిటి అని అడిగితే చెప్పడానికి గాని, వ్రాయడానికి చాల కష్టముగా ఉండేది. తర్వాత రోజుల్లో బడిలో కొనసాగిన విద్యార్ధి జీవితం, చదువు చెప్పిన గురువులను తలచుకొన్నపుడు చాల గర్వముగా ఉండేది.

నేను ఈరోజు ఉన్నతస్థాయిలో ఉన్నానంటే అది మా రోజుల్లో మనకున్న గొప్ప ఉపాధ్యాయుల వల్లనే గురువులు జ్ఞాన తృష్ణ తీర్చి నడక, నడత ,మాట, జీవిత పాఠాలు నేర్పి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. వారందరిలో కొంతమంది ఉపాధ్యాయులను నేను ప్రస్తావించాలనుకుంటున్నాను.

తరగతి గది లో ఇంగ్లీష్ టీచర్ సూర్యకుమారి మామ్ ఆప్యాయముగా మాధవీలత అని పేరుతో ఒక ఆడ బిడ్డను, తల్లి తీర్చిదిద్దినట్లు కుటుంబసభ్యురాలిగా ఆదరించేవారు. ఇంగ్లీష్ భాష వ్రాయటం,చదువటంలోని మెళుకువలు నేర్పుటలో నా పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచేవారు. వేరే ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఇంగ్లీష్ తెలియాల్సిందేనని మామ్ చెప్పారు. అందుకే నేను ఇంగ్లీష్ నేర్చుకున్నాను. ఇంగ్లీష్ పదాలు రాయడం ఒక్కెత్తు అయితే... మాట్లాడటం మరొక ఎత్తు! ఆమె దగ్గర చదువుకున్న అనేక మంది దేశ విదేశాలలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ గురవయ్య మాస్టర్ గారు పాఠాలు చెప్పడం చాలా అరుదుగా ఉండేది. ఆయన పట్ల గౌరవం, భయముండేది. ఖాళీ సమయాలలో ఎప్పుడు కలిసినా చదువు పట్ల ఆసక్తి పెంపొందింపజేసేవారు . పదవ తరగతి పరీక్షలు ముగిసిన తరువాత

వేసవి సెలవులలో ఆంగ్లభాషలో పట్టు సాధించడం ప్రధానంగా స్పోకెన్ ఇంగ్లీష్ ఇంప్రూవ్ మెంటు కోసం వాళ్ళ అమ్మాయి రాధ నేను కలసి ఒంగోలు రోజు వెళ్లి వచ్చే వారం. ప్రతి రోజు ఇంట్లో వాళ్ళతో ఇంగ్లీష్ లో మాట్లాడడం సాధన చేసినందువల్ల ఇప్పుడు ఎంతో ఉపయోగకరంగా ఉంది.

సోషల్ మాస్టర్ నరసింహారావు గారు ఆత్మీయంగా సంభాషిస్తూ ఎదుటివారిలోని బెరుకును పోగొట్టేలాగా విధ్యార్థులతో కలిసిపోయి మనస్సుకు హత్తుకునేలా అద్భుతంగా పాఠాలు బోధించేవారు.

సైన్స్ మాస్టర్ వెంకటేశ్వర్లు గారు అందరినీ సమానం గా ప్రేమిస్తూ పాఠాలను నేర్పి భవిష్యత్తు పట్ల లోతైన శ్రద్ధ చూపి విద్యార్థులు అనేక రంగాల్లో అనూహ్యమైన విజయాలు సాధించడంలో వారు అభివృద్ధి చెందడానికి చేసిన అవిరళ కృషి అభినందనీయం. వారి సంతకం ఆకట్టుకొనేలా ఉండేది, నాకు వారి సంతకము చాల ఇష్టం మరువలేని జ్ఞాపకం.

గణితం మాస్టర్ రామారావు గారు సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు చెప్పేవారు. క్లాస్ రూమ్ సమయ పాలన పాటించి విధ్యార్థుల పట్ల కఠినముగా ఉండేవారు. మాథ్స్ పీరియడ్ అంటే భయముతోనే తక్కవ మార్కులు వచ్చేవి. సాయంత్ర వేళలో సరదాగా విద్యార్థినిలతో టెన్నికాయిట్ ఆడేవారు.

ఇప్పటికి ప్రతి రోజు మనసు తీరా గుర్తుకు వచ్చేది గ్రేట్ పర్సన్...నిజంగా నాకు సంస్కృతం నేర్పిన గురువు శ్రీనివాస పిళ్ళై గారు. మన సంస్కృతి తెలియాలంటే.. సంస్కృతం తెలియాల్సిందేనని చెప్పడం వలన అందుకే సంస్కృతంపై అభిమానముతో కూడా నేర్చుకున్నాను" రాయాలంటే ఛందస్సు తెలియాలి కదా! చదివితెలుసుకోకపోతే ఎలా? మనం మనుషులం. చదవాలి. నేర్చుకోవాలి అని వచ్చి రాని తెలుగులో గట్టిగా మందలించే వారు. సులువుగా అర్థమయ్యే రీతీలో సంస్కృత భాష భోదించడము ద్వారా విద్యార్థిని,విధ్యార్థులకు ఆధ్యాత్మికంగా గొప్ప విలువలు మరియు సంప్రదాయాలు పట్ల ఆసక్తి కలిగింది. ఆ వ్యక్తి ఎంతటి నిగర్వి సాంప్రదాయ పద్ధతిలో వస్త్రధారణ ,వ్యవహారశైలి స్పూర్తిదాయకంగా ఉండేవారు. మాకు పదవతరగతి చివరి రోజుల్లో సంస్కృతం భోదించదానికి సుధాకర్ మాస్టర్ నియమితులైనారు.

సారంగపాణి మాస్టర్ తెలుగులో పాఠాలు చెబుతుంటే అర్ధవంతముగా వినసొంపుగా ఉండేది. ఇంట్లో మా అమ్మ, నాన్న నేర్పిన పదాలు తెలుగుకు పునాది మాత్రమే, వారి ఆశీస్సులతో మాతృభాషపై అభిమానముతో నాకు వచ్చినదేదైనా ఉందీ అంటే అది ఆయన దగ్గర నేర్చుకున్నదే.

నేను ఎనిమిదో తరగతి వరకు మా ఇంటి ప్రక్కన గల కొమ్మినేని సుజాత తో కలసి ప్రతి రోజు బడికి వెళుతుండేవారము. తొమ్మిది పది తరగతులకు వచ్చే సరికి నాతో కలసి ఎస్ సుబ్బరావమ్మ, వి నిర్మల ,టి అనురాధ , పి పద్మావతి ఐదుగురు స్నేహితులు కలసి మెలిసి ఉండేవారం. నా స్నేహితులందరినీ నేను గుర్తుపెట్టుకున్నా

సూర్యకుమారి మామ్ స్కూల్ annual day clebrations కు డాన్స్ ప్రదర్శించడానికి వారింట్లో మాతో ప్రాక్టీస్ చేయించేవారు. మేము బడి లోగల కళా వేదికపై డాన్స్ ప్రదర్శిస్తుంటే బంగారు రెడ్డి మాస్టర్ పాటలు పాడేవారు .

కి.శే. శ్రీ ముప్పరాజు సుబ్బారావు PET మాస్టర్ బాలికలలకు టెన్నికాయిట్, కబాడీ ఆటలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల జూనియర్ సీనియర్ విభాగాలలో పాఠశాల స్థాయి పోటీలలో పాల్గొని అనేక సార్లు గెలుపొందడం పాఠశాల కే గర్వకారణం.

ఉన్నవూరూ, కన్నతల్లీ రెండింటీ విలువ అవి మనకి దూరమైనప్పుడు మాబాగా తెలుస్తాయి. చదువుకున్న పాఠశాల చదువు నేర్పిన గురువులను, ప్రోత్సహించిన తల్లితండ్రులను ఎల్లపుడు మరువలేం. పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు దేశ విదేశాల్లో .వివిధ హోదాల్లో స్థిరపడి . ఉద్యోగాలు చేశారు.... వ్యాపారులుగా మారారు....ఎందరికో ఉపాధినిచ్చారు. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. వారంతా నేడు పుట్టిన ఊరి కోసం చదువుకున్న పాఠశాల పూర్వ విద్యార్థులు సంఘంగా ఏర్పడి జరుపుకుంటున్న అరవై వసంతాల వజ్రోత్సవాలు వేడుకలలో నాతోటి పూర్వ విద్యార్థులతో కలసి అనుభూతులను పంచు కుంటున్నందుకు సంతోషముగా ఉంది .

పెనుబోతు మాధవీలత